ప్రకాశం జిల్లా తేది:27.02.2024

మార్కాపురం డిఎస్పీ పోలీస్ కార్యాలయమును ఆకస్మిక తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

సబ్ డివిజన్ పరిధిలో ముఖ్యమైన కేసుల వివరాలు, నేర నియంత్రణ చర్యలు, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ, ఎలక్షన్ సంబంధిత వివరాలు తదితర అంశాలపై ఆరా

క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో కేసులను ఛేదించాలి… నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలి

నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి

రానున్న ఎలక్షన్ దృష్ట్యా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా ఎస్పీ గారు

జిల్లాలోని పోలీస్ కార్యాలయం/స్టేషన్ల యొక్క స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా మంగళవారం మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ముందుగా సబ్ డివిజన్ చుట్టూ ఉన్న ఆవరణాన్ని మరియు పాత బిల్డింగ్ ను పరిశీలించారు.

మార్కాపురం డిఎస్పీ, సీఐలు, ఎస్సైలు లతో సమావేశం నిర్వహించి సబ్ డివిజన్ లోని పోలీస్ సర్కిళ్లు, స్టేషన్లు వివరాలు, భౌగోళిక పరిధులు, ప్రతి పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ముఖ్యమైన కేసుల వివరాలు, సబ్ డివిజన్ పరిధిలో జరిగే ముఖ్యమైన జాతరలు, జిల్లా సరిహద్దు ప్రాంతాల వివరాలు,

నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, గత ఎన్నికల తాలూకా నేరాలు, సంఘటనలు తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆరా తీసి పలు సూచనలు తెలియజేసారు.

గతంలో నమోదు కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతుల గురించి పోలీస్ అధికారులను అడిగారు. పోలీస్ స్టేషన్ ల వారీగా పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో ఛేదించి నిందితులకు తప్పనిసరిగా శిక్షింపడేలా చేయాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రానున్న శివరాత్రి దృష్ట్యా శ్రీశైలం రూట్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గడిచిన ఎన్నికల అనుభవాలను, జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి ముందస్తు ప్రణాళికలు, చర్యలు అవసరమన్నారు. గ్రామ సందర్శన చెయ్యాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చట్టపరమైన చర్యలుండాలని, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, గ్రామాల్లోని రాజకీయ నాయకులు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యాన్నిపెంపొందించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలందించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చెయ్యాలని సూచించారు.

అనంతరం డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ బాల సుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, సిఐ వెంకటేశ్వర్లు, కంభం సిఐ రామ కోటయ్య, గిద్దలూరు అర్బన్ సిఐ రోశయ్య, రూరల్ సిఐ ప్రసాద్, సబ్ డివిజన్ ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.









